తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, జనవరి 27, 2026 | సంపుటి-2 సంచిక-38 పేజీలు-15

The Largest Readers Local Digital Daily


## పట్టణ అభివృద్ధికి భూమి కేటాయింపు



- పీజీ కాలేజ్, మైనార్టీ స్కూల్, మినీ స్టేడియం, నిర్మాణాలు
- ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అసంపూర్తిగా పనులు
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

6

## యువతి ప్రాణాలు కాపాడిన ఇంస్టాగ్రామ్ పోస్టు

- ఆత్మహత్య చేసుకోకుండా కౌన్సిలింగ్
- హద్నూర్ ఎస్ఐ సుజిత్ చాకచక్యం

2



# అధికారుల కళ్లెదుటే ఎస్‌జీ అక్రమ దందా!












## సీలింగ్ భూమిపై స్నాక్స్ కంపెనీ పంజా

- నోటీసులను లెక్కచేయని యాజమాన్యం..
- కలెక్టర్ మౌనం వెనుక అంతర్యమేమిటి?
- వరుస కథనాలతో 'సిరి' హెచ్చరించినా కదలని యంత్రాంగం
- ప్రభుత్వ భూముల రక్షణ గాలికి..

3

అధికార గణం కళ్లెదుటే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా పట్టింపులేదు... కోట్లాది రూపాయల విలువైన సీలింగ్ భూమిని ఒక ప్రైవేటు సంస్థ యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా అడ్డుకోవాల్సిన జిల్లా ఉన్నతాధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్.జి స్నాక్స్ కంపెనీ సాగిస్తున్న అక్రమ నిర్మాణాలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదులు అందడమే కాకుండా, 'సిరి' దినపత్రిక వరుస కథనాలతో హెచ్చరిస్తున్నా యంత్రాంగంలో కదలిక లేకపోవడం గమనార్హం.

(డి.జి. శ్రీనివాసశర్మ)
రామాయంపేట, (సిరిన్యూస్)

## మురిసిన మువ్వన్నెలు



- ఊరూరా.. వాడవాడలా జాతీయ జెండాల రెపరెపలు
- జెండాలను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా పాలనాధికారులు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత

లోపలి పేజీల్లో..



మువ్వన్నెలు మురిశాయి. ఊరూరా.. వాడవాడలా త్రివర్ణ శోభితమై రెపరెపలాడాయి. ప్రతి మదిలో దేశభక్తి ఉప్పొంగింది. గణతంత్ర దినోవత్సవ వేడుకలు సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురంగా జరిగాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అతిథులు ప్రత్యేక వాహనంలో పరేడ్‌ను సందర్శించి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. మరోవైపు శకటాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.

## ప్రశ్నించే గొంతులపై దాడి



5

- రేవంత్ సర్కార్ కి ప్రజలే బుద్ధిచెబుతారు
- ఉద్యోగుల పీఆర్సీ అడిగితే ఏసీబీ దాడులు..
- ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సిట్ నోటీసులు
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది
- కమిషన్ల మీద ఉన్న ధ్యాస ఉద్యోగుల బకాయిలపై లేదు
- తెలంగాణ ను అంధకారంలోకి నెట్టేసిన రేవంత్
- రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుదేలైపోయింది
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు

ఉమ్మడి మెదక్ బ్యూరో, జనవరి 26 (సిరి న్యూస్) : ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్న రేవంత్ సర్కార్ చేస్తోంది. ఉద్యోగులు పీఆర్సీ అడిగితే ఏసీబీ దాడులు చేయిస్తోంది. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సిట్ నోటీసులు ఇస్తోంది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావ్ మాట్లాడుతూ బడా కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం రూ 30 వేల కోట్లు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డికి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు తీర్చడానికి మనసు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల గుండెల్లో దూసుకుపోతున్న సిరి దినపత్రిక



- చక్కటి కథనాలతో ప్రజల ముంగిట నిలుస్తున్న పత్రిక

**గుమ్మడిదల, జనవరి 26 (సిరి న్యూస్) :** ప్రజల గుండెల్లో దూసుకుపోతూ సంచలనాత్మకమైన వార్తల ను అందిస్తున్న సిరి దినపత్రికను పలువురు ప్రశంసించారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంచలనాత్మకమైన కథనాలను అందిస్తూ ప్రజల సమస్యలను విని వెంటనే ప్రజల ముందుకు తీసుకపోతున్న సిరి దినపత్రిక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు.

## నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకు వస్తున్న సిరి దినపత్రిక సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సామాన్యుల గొంతుకగా నిలుస్తూ నిర్భయంగా వార్తలను వెలుగులోకి తీసుకు వస్తున్న సిరి దినపత్రిక పాత్ర అభినందనీయమని సిజి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో సిరి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకు వస్తున్న సిరి యజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న దినపత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడతాయన్నారు. సిరి దినపత్రిక మరింత విస్తరించి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కథనాలను ప్రచురించి పరిష్కార మార్గం చూపే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాసరెడ్డి, కరుణాకర్ గౌడ్, మొగులయ్య, రవీంద్ర చారి, దాసరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న దినపత్రికలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న దిన పత్రికల పాత్ర అనిర్వచనీయమని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా నర్సింగరావు అన్నారు. సిరి దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో పత్రికల పాత్ర కీలకమన్నారు. నిత్యం జర్నలిస్టులు రాసే వార్తల వల్ల సమాజానికి విలువైన సమాచారం తెలుస్తుంది అన్నారు. సమాజానికి ఉపయోగపడే పలు రకాల మంచి కథనాలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సురభి నాగేందర్ గౌడ్, మద్ది వీరారెడ్డి, మహిపాల్ రెడ్డి, బాలరాజ్ యాదవ్, నర్సింగ్ యాదవ్, సర్కార్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- అభివృద్ధికి చిరునామా పటాన్ చెరు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, జనవరి 26, (సిరి న్యూస్) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం, ప్రజల అండదండలతో పటాన్ చెరు నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించు కొని పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసు కుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ





నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామ ని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాల తో కలిసి 77 మీటర్ల జాతీయ జెండా తో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందర్నీ అలరించింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 4 లక్షల 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓ లు నాగేశ్వరరావు నాయక్, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, పాల్గొన్నారు



# నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడిపై దాడికి ప్రభుత్వానిదే బాధ్యత

- – మీడియా సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు

**రామచంద్రాపురం(సిరి న్యూస్ 26) :** తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణపై దాడికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. తెల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రమణపై ఓ వర్గం వారు చేసిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని లేదంటే భవిష్యత్ పరిణామాలకు సీఎందే బాధ్యతని హెచ్చరించారు. జూబ్లీ ఎన్నికలల్లో గెలుపు కోసం సీఎం రేవంత్ ఓ వర్గానికి అనుకూలంగా దిగజారి మాట్లాడారని అందుకే ఇలాంటి సంఘటనలు జరుతున్నాయని ఆరోపించారు. తెల్లాపూర్ ప్రాంతంలో నిర్మాణాల వద్ద లేబర్ క్యాంపులకు ఎవరు ఎక్కడి నుండి వస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని, రోహింగ్యాలు కూడా మైగ్రేట్ అయ్యే అవకాశాలు ఉన్నప్పుడు పీసీబీ, లేబర్ ఆఫీసర్, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులు ఎంక్వైరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాంబాబు గౌడ్, బుచ్చిరెడ్డి, వివిధ కమ్యూనిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# అధికారుల కళ్లెదుటే ఎస్‌జీ అక్రమ దందా!

- సీలింగ్ భూమిపై స్నాక్స్ కంపెనీ పంజా..
- నోటీసులను లెక్కచేయని యాజమాన్యం..
- కలెక్టర్ మౌనం వెనుక అంతర్యమేమిటి?
- వరుస కథనాలతో 'సిరి' హెచ్చరించినా కదలని యంత్రాంగం
- ప్రభుత్వ భూముల రక్షణ గాలికి..

**అధికార గణం కళ్లెదుటే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా పట్టింపులేదు... కోట్లాది రూపాయల విలువైన సీలింగ్ భూమిని ఒక ప్రైవేటు సంస్థ యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా అడ్డుకోవాల్సిన జిల్లా ఉన్నతాధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్.జి స్నాక్స్ కంపెనీ సాగిస్తున్న అక్రమ నిర్మాణాలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదులు అందడమే కాకుండా, 'సిరి' దినపత్రిక వరుస కథనాలతో హెచ్చరిస్తున్నా యంత్రాంగంలో కదలిక లేకపోవడం గమనార్హం.**

రామాయంపేట, (సిరిన్యూస్)

### నోటీసులతో చేతులు దులుపుకున్న అధికారులు...

ప్రభుత్వ భూమిని కాపాడేందుకు గ్రామ కార్యదర్శి సుహాసిని ప్రదర్శించిన చొరవను ఉన్నతాధికారులు నీరుగారుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలను ఆపాలని కంపెనీ యాజమాన్యానికి మూడుసార్లు నోటీసులు జారీ చేసినా వారు ఏ మాత్రం లెక్కచేయడం లేదు. నోటీసులను తుంగలో తొక్కి రాత్రిపూట మట్టి తరలిస్తూ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేశారంటే, ఆ కంపెనీ వెనుక ఏ స్థాయి రాజకీయ శక్తుల అండ ఉందో అర్థం చేసుకోవచ్చు. క్షేత్రస్థాయి సిబ్బంది నివేదికలు పంపినా కలెక్టర్ కార్యాలయం నుండి ఎటువంటి ఆదేశాలు రాకపోవడం వెనుక ఉన్న 'మర్మం' ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఫిర్యాదుల పర్వం.. ఫలితం శూన్యం..

ప్రభుత్వ ఆస్తుల దోపిడీపై మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరితో పాటు గ్రామస్తులు పలుమార్లు కలెక్టరేట్ మెట్లెక్కినా ఫలితం దక్కలేదు. అక్రమ ఆక్రమణలను సాక్ష్యాలతో సహా చూపించినా అధికారులు మాత్రం మౌనముద్ర వీడటం లేదు. మండల స్థాయి అధికారులు వాస్తవ నివేదికలు సమర్పించినా పైస్థాయిలో ఫైళ్లు కదలడం లేదు. ఇది పరోక్షంగా కబ్జాదారులకు సహకరించడమేనని స్థానికులు మండిపడుతున్నారు.

### కలెక్టర్ మౌనం వెనుక అంతర్యమేమిటి?

ప్రభుత్వ ఆస్తులకు రక్షకుడిగా ఉండాల్సిన జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంలో ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనేది జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. యుద్ధ ప్రాతిపదికన కూల్చివేతలు చేపట్టాల్సిన చోట అధికారులు మిన్నకుండిపోవడం వెనుక బలమైన ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన సీలింగ్ భూమిని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.





శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు
జిల్లా కలెక్టరేట్ కార్యాలయము మెదక్ జిల్లా
29 NOV 2024










# యువతి ప్రాణాలు కాపాడిన ఇంస్టాగ్రామ్ పోస్టు

- ఆత్మహత్య చేసుకోకుండా కౌన్సిలింగ్
- హద్నూర్ ఎస్ఐ సుజిత్ చాకచక్యం

**సంగారెడ్డి, జనవరి 26(సిరిన్యూస్):** ఖాకీలంటే చట్టాలు, కాఠిన్యమే కాదు...ఆపదొస్తే అరనిమిషమైనా ఆలస్యం చేయకుండా ప్రాణాలను కాపాడగలరనే ధీమాను కల్పించారు సంగారెడ్డి జిల్లా హద్నూర్ పోలీసులు...ప్రేమ విఫలమై ప్రాణత్యాగానికి పాల్పడిన అమ్మాయిని ఇన్స్టాగ్రాం పోస్టు ద్వారా స్పందించిన పోలీసులు కాపాడగలిగారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా హద్నూర్ మండలంలో జరిగింది. హద్నూర్ మండలానికి చెందిన పాలిటెక్నిక్ పూర్తి చేసిన అమ్మాయి ప్రేమ విఫలమైనందున ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయగా జిల్లా సోషల్ మీడియా ను హ్యాండిల్ చేస్తున్న సిబ్బంది హద్నూర్ ఎస్ఐకి సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన ఎస్ఐ తన సిబ్బందితో కలిసి వ్యవసాయ పొలాలలో ఉన్న లొకేషన్ కు చేరుకొని అమ్మాయికి నచ్చచెప్పి ఆత్మహత్యకు పాల్పడటం సరి కాదని, ప్రేమ విఫలమైనంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్లు కాదని ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని తెలిపి అమ్మాయిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. దీంతో తమ కూతురు ప్రాణాలు కాపాడిన పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలావుండగా మెదక్ జిల్లాలో సైతం ఇలాంటి ఘటనే జరిగింది. ఆత్మహత్యకు పాల్పడిన ఓ మహిళ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుంటే హోంగార్డు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా హద్నూర ఎస్.ఐ యువతి ఆత్మహత్య చేసుకోకుండా కౌన్సిలింగ్ చేసి ప్రాణాలను కాపాడగలిగారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
- వివిధ ప్రభుత్వ పథకాల. శకటాలు ప్రదర్శన
- పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్పీ, జిల్లా అధికారులు








**మెదక్, జనవరి,26(సిరిన్యూస్) :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో,జిల్లా పాలనాధికారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు,మీడియా ప్రతినిధులకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్దించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డా|| బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారన్నారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత అని గుర్తు చేశారు. తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువదు. సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని గౌరవ ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను.అని అన్నారు .ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాను.అని తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగించారు.ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.





# సంగారెడ్డిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**★జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 26(సిరిన్యూస్):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా వివరించారు. వేడుకల్లో భాగంగా డీఆర్డీఓ, హౌసింగ్, వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో శకట ప్రదర్శనలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆరు పాఠశాలలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన డీడబ్ల్యూఓ, డీఆర్డీఓ, జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న 41 జంటలకు ఒక కోటి రెండు లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు. తొమ్మిది మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేశారు. వీరిలో ఐదు గురికి ల్యాప్‌టాప్‌లు, ఒకరికి ట్యాబ్, ముగ్గురికి 5జీ మొబైల్ ఫోన్లు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, టి జి ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజా, పాల్గొన్నారు.





# ప్రశ్నించే గొంతులపై దాడి

- రేవంత్ సర్కార్ కి ప్రజలే బుద్ధిచెబుతారు
- ఉద్యోగుల పీఆర్సీ అడిగితే ఏసీబీ దాడులు..
- ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సిట్ నోటీసులు
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది.
- కమిషన్ల మీద ఉన్న ద్యాస ఉద్యోగుల బకాయిలపై లేదు
- తెలంగాణ ను అంధకారంలోకి నెట్టేసిన రేవంత్
- రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుదేలైపోయింది.
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు



**ఉమ్మడి మెదక్ బ్యూరో, జనవరి 26 (సిరి న్యూస్)** : ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్న రేవంత్ సర్కార్ చేస్తోంది. ఉద్యోగులు పీఆర్సీ అడిగితే ఏసీబీ దాడులు చేయిస్తోంది. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సిట్ నోటీసులు ఇస్తోంది.రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావ్ మాట్లాడుతూ బడా కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం రూ 30 వేల కోట్లు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డికి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు తీర్చడానికి మనసు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉద్యోగులకు 72 శాతం పిఆర్సీ ఇచ్చి గౌరవిస్తే, నేడు కనీసం అడిగే పరిస్థితి కూడా లేకుండా ప్రభుత్వం భయపెడుతోందని ఆరోపించారు. అద్భుతంగా ఉన్న రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అంధకారంలోకి నెట్టేశారని, రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుదేలైపోయిందని దుయ్యబట్టారు.రాజకీయ ఈర్ష్యతో సిద్దిపేటలో మెడికల్, వెటర్నరీ కాలేజీ పనులను అడ్డుకుంటూ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి నెట్టేస్తోందని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తాం.. పోరాటం చేస్తామన్నారు. మంచి ఉద్యోగులను, ఉపాధ్యాయులను గౌరవించడం అంటే ఈ సమాజాన్ని గౌరవించడమే. మంచిని ప్రేమించడం, దానిని కొనసాగించే ప్రయత్నం చేయడమే మన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ల రెండు నెలలు దాటింది. ఇప్పుడు ప్రజలకు నిజమైన పాలన అంటే ఏమిటో అర్థమైంది. కేసీఆర్ ఉంటేనే బాగుండేవారు అని ప్రజలందరూ నేడు గుర్తు చేసుకుంటున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఒకసారి 42శాతం, మరోసారి 30శాతం చొప్పున మొత్తం 72శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులను గౌరవించుకుందన్నారు. నేడు ఉద్యోగ సంఘాల నాయకులు కనీసం పీఆర్సీ గురించి అడిగే పరిస్థితి లేదు. మాట్లాడినా, ప్రశ్నించినా ఏసీబీ దాడులతో ప్రభుత్వం భయపెడుతోందని విమర్శించారు. విద్యార్థులు ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సిట్ నోటీసులు ఇస్తూ ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ రెండేళ్ల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ 95 వేల కోట్ల కాంట్రాక్టులకు టెండర్లు పిలిచి అవార్డు చేసిందని, సుమారు రూ 30 వేల కోట్ల కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర డబ్బులు లేక కాదు, ఇచ్చే మనసు లేకనే ఉద్యోగులకు బకాయిలు ఇవ్వడం లేదన్నారు. మూసీ సుందరీకరణకు లక్ష కోట్లు, ఫ్యూచర్ సిటీకి లక్ష కోట్లు, హ్యామ్ రోడ్ల కోసం రూ 15 వేల కోట్లు, గోదావరి నీళ్ల మళ్లింపునకు రూ 8 వేల కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ 20 వేల కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం.. ఉద్యోగుల దగ్గరకు వచ్చేసరికి డబ్బులు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఐదు డీఏలు, పీఆర్సీ, జిపిఎఫ్ పైసలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఏడాది గడిచినా డబ్బులు రావడం లేదన్నారు.ఒకటో తారీకు జీతం వెనుక ఉన్న మతలబు నేను ఫైనాన్స్ మినిస్టర్‌గా పనిచేశాను కాబట్టి నాకు తెలుసు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్బీఐ ఓవర్ డ్రాఫ్ట్ పరిమితి రూ 1400 కోట్లు ఉంటే, ఇప్పుడు దానిని రూ 2400 కోట్లకు పెంచారన్నారు. ఆ పెంచిన రూ 2400 కోట్లు తీసుకునే ఒకటో తారీకు జీతాలు ఇస్తున్నారన్నారు. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వ ఘనకార్యం ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 18,000 మంది ఉద్యోగులు రిటైర్ అయితే, నెల రెండు నెలల్లోనే అన్ని బెనిఫిట్లు ఇచ్చామన్నారు.కానీ నేడు కమిషన్లు ఇస్తే తప్ప రిటైర్డ్ ఉద్యోగులకు పైసలు వచ్చే పరిస్థితి లేదు. రిటైర్డ్ ఉద్యోగులంటే ఈ ముఖ్యమంత్రికి చిన్నచూపని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ మొత్తం తిరోగమనంలో పడింది. ప్రజలు అవసరానికి ప్లాట్లు అమ్ముకుందామన్నా కొనే నాథుడు లేడన్నారు. కేసీఆర్ రాష్ట్ర ప్రతిష్టను, ఆదాయాన్ని పెంచితే, రేవంత్ రెడ్డి అద్భుతమైన రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి దివాలా తీయిస్తున్నారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో రైతుబంధు, కరెంట్, డీఏలు ఎప్పుడూ ఆగలేదని,నేడు సిద్దిపేటపై ఈర్ష్యతో వెటర్నరీ కాలేజీ, వెయ్యి పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.10 ఏళ్లలో సిద్దిపేటను 20 ఏళ్లు ముందుకు తీసుకుపోతే, కాంగ్రెస్ పాలన లో సిద్దిపేట అభివృద్ధి వెనక్కి నెట్టేయబడుతున్నదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మీలో ఒక్కడిలా ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం, నిలదీస్తాం.. పోరాడుతామన్నారు.



# బీఆర్ ఎస్ హయాంలోనే సంక్షేమం

- మెదక్ బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి
- మాజీ మంత్రి హరీష్ రావ్ చోరువ తో మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు
- మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఏం.పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి:జనవరి 26(సిరి న్యూస్) :** మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కోసం మాజీమంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ లు సోమవారం 6 ఫ్రీజర్ లను అందజేశారు. ఇందులో ముస్లిం మైనార్టీలకు 2, క్రిస్టియన్ లకు 1, పట్టణంలోని ఇతర కులస్తులందరికీ 3 ఫ్రీజర్లను అంద చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు మెదక్ మున్సిపల్ కు ఒక వైకుంఠ రథం,రెండు ఫ్రీజర్లు అందజేశానని గుర్తు చేశారు. ఫ్రీజర్ లు చెడిపోవడంతో మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయి అన్నారు. ఫలితంగా మెదక్ పట్టణంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ దొరకని పరిస్థితి నెలకొందనీ చెప్పారు.పట్టణంలో ఫ్రీజర్లు దొరికాక ప్రజల ఇబ్బందులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీష్ రావు గారి దృష్టికి తీసుక వెళ్లినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన ఆయన మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు మంజూరు చేశారాని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఎవరైనా సరే అవసరం ఉన్నవాళ్లు ఫ్రీజర్లు తీసుకువెళ్లి వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ పంపిణి ఎన్నికల ప్రయోజనం కోసం కాదు. ప్రజల ఇబ్బందులను గుర్తించి పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మండలాల వారిగా కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ పద్మ దేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, సోహెల్,ఆర్కే శ్రీనివాస్,జ్యోతి కృష్ణ,నాయకులు సురేందర్ గౌడ్,జుబెర్ అహ్మద్, ఫాజిల్, షాకీర్,సాదిక్,సునీల్, సంతోష్,ఇమాదాడ్, ఇస్మాయిల్, శ్రీనివాస్,ఓమర్ ఫరూక్,మధు, అమీర్,కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# పట్టణ అభివృద్ధికి భూమి కేటాయింపు

- పీజీ కాలేజ్, మైనార్టీ స్కూల్, మినీ స్టేడియం, నిర్మాణాలు
- ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అసంపూర్తిగా పనులు
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జనవరి 26 (సిరి న్యూస్):** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జెండా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి 29 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని 5 ఎకరాలు డంపింగ్ యార్డ్ 7 ఎకరాలు మినీ స్టేడియం 5 ఎకరాలు మైనార్టీ స్కూల్ 10 ఎకరాలు ఓయూ పీజీ కాలేజ్ కి మిగిలిన స్థలం వివిధ కుల సంఘాలకు కేటాయించడం జరుగుతుంది అన్నారు రాయ రావు చెరువు అభివృద్ధికి, 3 కోట్ల 16 లక్షలు టూరిజం డెవలప్మెంట్ కోసం కోటి 20 లక్షలు. ఇందులో బోటింగ్ హోటల్ నిర్మించడం హోటల్ మహిళ సంఘాల ద్వారా నడుస్తుందని, కోటి 20 లక్షలతో కోమటి కుంట అభివృద్ధికి మినీ ట్యాంక్ బండ్ చేసి విగ్రహాలు ఏర్పాటు జరుగుతుంది అన్నారు చెరువు కింద ఉన్న వెంకటేశ్వర కాలనీ లో వర్షాకాలం మురుగు నీరుతో నిండిపోవడంతో డ్రైనేజ్ , సిసి రోడ్ల అభివృద్ధికి 80 లక్షలు కేటాయించడం జరిగింది అన్నారు పట్టణంలో సిసి రోడ్లు మురికి కాలువలు పట్టణ అభివృద్ధికి చేయాల్సిన పనులు ఉన్నాయి మున్సిపల్ కార్యాలయం డబల్ బెడ్ రూమ్ నిర్మాణాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన కొన్ని పనులు అసంపూర్తిగా ఉన్నాయి అని ఉన్నారు.









# స్మశాన వాటికల్లో శాశ్వత నీటి సమస్య పరిష్కారం

- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి
- బోరు మోటర్ల ప్రారంభోత్సవం

**గుమ్మడిదల, జనవరి 26 (సిరి న్యూస్) :** స్మశాన వాటికల్లో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో బోరు మోటర్లను ఏర్పాటు చేసినట్లు సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని రెండు స్మశాన వాటికల్లో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేయించిన బోర్లకు మోటర్లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికల్లో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో బోరు మోటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంత్యక్రియల సమయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా బోరు మోటర్లు వేయించడం జరిగింది అన్నారు. సామాజిక అవసరాలను గుర్తించి ముందుకు వచ్చే కార్యక్రమాలకు సిజిఆర్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గుమ్మడిదల పరిధిలో అవసరమైన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై

- మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన జొన్నల బాలు

**రామాయంపేట, జనవరి 26 (సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బాలు జొన్నల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న బాలు జొన్నల సోమవారం పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సిద్దిపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. బాలు జొన్నలకు కండువా కప్పిన మాజీ మంత్రి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ జండా ఎగరవేయాలని. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంటా రెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాధే చంద్రం, నాయకులు పుట్టి యాదగిరి, కన్నాపురం కృష్ణ గౌడ్, ఉమామహేశ్వర్, అస్మద్దీన్ పాల్గొన్నారు.



# మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో తూప్రాన్ నుండి భారీ చేరికలు
- మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ దే గెలుపు స్పష్టం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు





**తూప్రాన్ జనవరి 26 సిరి న్యూస్ :** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారాస మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని చైర్మన్ మేయర్ పీఠాలను గెలవడం ఖాయమని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు సోమవారం రోజు హైదరాబాదు లోని హరీష్ రావు నివాసంలో తూప్రాన్ 5.16వ వార్డులకు చెందిన యువకులు ఆయనతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో గతంలో తరహా లోనే తిరిగి అన్ని చోట్ల బీఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమన్నారు కాంగ్రెస్ పై రెండేళ్ల కాలంలో ప్రజలకు తీవ్రమైన వ్యతిరేకత ఉందనీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు నాయకులు కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగి పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించాలన్నారు పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎన్నికల్లో మాత్రం గట్టి అభ్యర్థులను బరిలో నిలుపుతామన్నారు కార్యక్రమంలో తూప్రాన్ పురపాలక ఇన్చార్జ్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మామిండ్ల అనిల్ 5, 16 వార్డుల అధ్యక్షులు శ్రీకాంత్ చారి బందెల నరేష్, బ్రాహ్మణపల్లి గణేష్ రెడ్డి యువకులు ఉన్నారు.



### భారాసలో యువకుల చేరిక..

మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో తూప్రాన్ చెందిన యువకులు పెద్ద సంఖ్యలో సోమవారం భారాసలో చేరారు కాంగ్రెస్ పార్టీలో నాయకుడు బుక్క విజయ్ కుమార్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాడు 16 వ వార్డులో టికెట్ ఎవరికీ ఇస్తే వారిని గెలిపిస్తామని విజయకుమార్ యువకులు పేర్కొన్నారు

# ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

**రామాయంపేట, జనవరి 26 ( సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో వెలసిన శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన మల్లికార్జున స్వామి కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది .ఒగ్గు కళాకారుల పూజా కార్యక్రమంతో కళ్యాణం కొనసాగింది .అనంతరం స్వామివారి అగ్నిగుండ ప్రవేశం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, బండారి మహేందర్ రెడ్డి, దేమే యాదగిరి, పిట్ల ప్రకాష్, ఎనీశెట్టిఅశోక్, చిలుక గంగాధర్, చింతల స్వామి తదితరులు ఉన్నారు. వీరితోపాటు ఆలయం మండలి తరుపున యాదవ సంఘం సదర్ సంఘం అధ్యక్షులు బసనపల్లి సత్యనారాయణ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బేద సంఘాల అధ్యక్షులు ఎర్రగొల్ల రమేష్ యాదవ్ తాడెం మల్లయ్య యాదవ్, బసన్నపల్లి రాజు యాదవ్, అన్నమైన పోచయ్య యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రగొల్ల కిషన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దోరగొల్ల దుర్గయ్య యాదవ్, కోశాధికారి గాయంతి శ్రీశైలం యాదవ్, యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కాంగ్రెస్ సర్కార్ అంటేనే పేదల ప్రభుత్వం

**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్:** కాంగ్రెస్ సర్కార్ అంటేనే పేదల ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావ్ తెలిపారు. సోమవారం మెదక్ పట్టణం అవుసుల పల్లి లోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లు వార్డులలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో కోట్లది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత పాలకులు పట్టణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, బ్లాక్, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ సేవలు మరింత మెరుగు పడాలి

- సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- అన్నం పెడుతున్నారా.. ఆసుపత్రి సౌలత్ లు బాగున్నాయా





**సిద్దిపేట జనవరి 26(సిరి న్యూస్)** సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కాన్సర్ ఆసుపత్రి ని ఐసియు లో అందుతున్న సేవలను అడిగి తెల్సు కున్నారు.. ఆసుపత్రి లో నేను అన్నం పెట్టిస్తున్న రోజు పెడుతున్నారా... సౌలత్ లు మంచిగున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.. మందులు బయటకు రాయొద్దని, మందులు ఆసుపత్రి లో అందుబాటులో ఉంచాలన్నారు.. ఐసియు లో గత ప్రభుత్వం లోనే ఒక్కో మిషన్ కి 12 లక్షలు విలువైన పరికరాలు ఏర్పాటు చేశామని అవి ఉపయోగం లో ఉన్నాయా లెవా అని, ఒక్కో పెషేంట్ కు రోజుకి 50వేలు ఖర్చు లేకుండా ఏర్పాటు చేశామని గుర్తు చేసారు.. క్యాన్సర్ ఆసుపత్రి లో మెరుగైన సేవలు అందించాలని, అందులో పని చేసే వారి మూడు నెలలు గా జీతాలు రావడం లేదన్నారు జిల్లా వైద్య అధికారితో మాట్లాడి వేంటనే వారి జీతాలు చెల్లించాలని చెప్పారు.. ఆసుపత్రి లో రోగులతో ఆత్మీయంగా మాట్లాడారు.. వైద్య సేవలపై అరా తీశారు.

# గజ్వేల్ బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

- పతాకావిష్కరణలో పాల్గొన్న వంటేరు ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**గజ్వేల్ జనవరి 26(సిరి న్యూస్)** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గణతంత్ర దినోత్సవం ఘనంగా చేసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో వ్యక్తుల త్యాగఫలితం ఈ గణతంత్ర దినోత్సవమని ఆ మహనీయులు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తూ గాంధీజీ కలలను సాకారం చేశారన్నారు, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి జరిగి, ఆర్థికంగా బలోపేతం అయ్యాయని, అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత గత ప్రభుత్వం వారిదేనన్నారు,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు, తెలంగాణ రాష్ట్రానికి నయా పైస అభివృద్ధి కూడా చేయలేరని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు,గజ్వేల్ మున్సిపల్ లో ఎగిరేది గులాబీ జెండాయని తెలిపారు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ nc రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదసు శ్రీనివాస్, గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండ మధు, పట్టణాధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులున్నారు



## గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయం ప్రారంభం

- ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి జ్యోతి పండల్

**గజ్వేల్ జనవరి 26(సిరి న్యూస్)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పరిధిలో తెలంగాణ టి ఆర్ పి అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర కార్యదర్శి జ్యోతి పండల్,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బిక్షపతి ఉపాధ్యక్షుడు నర్సింగ్ లు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీలో పార్టీ తరఫున పోటీచేస్తున్నామని ఇంకా ఎవరైనా పోటీ చేయాలనుకునేవారు మమ్ములను సంప్రదించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయకుండా మున్సిపల్ ఎలక్షన్లో ఎలా వస్తారని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు సయ్యద్ బాబా కిషన్ గాలింక స్వామి, తుప్పతీ శ్వేత,మౌనిక,గడ్డం వెంకటేష్, శ్రీకాంత్, మర్కుక్, గడ్డం సురేందర్ గణేష్, ప్రకాష్,రాజు ,భాస్కర్,బిక్కు, నరేష్, శ్రీకాంత్, నాగరాజు లు పాల్గొన్నారు



# వెంకన్న మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**సిద్దిపేట జనవరి26 (సిరి న్యూస్)** చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన పుచ్చాకాయల వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలక కార్యకర్తగా, నాయకునిగా గతా 30 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలు మరువలేనివి అని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా విఠలాపూర్ లోని వెంకన్న నివాసం లో అయన భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పులా మాలతో ఘనంగా నివాళులు అర్పించరు అనంతరం వారి కుటుంబా సభ్యులను ఓదార్చి పార్టీ అన్నీ వేళల అండగా ఉంటుందాని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, sc సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జెల్ల అజయ్ యాదవ్,విఠలాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లాబోయిన నాగరాజు, గంగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, చౌడారాం గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిపర్తి చంద్ నాయకులు కోర్రి శంకర్, బాలేపు రాజిరెడ్డి, రాజి రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలంతా జాతీయ భావం పెంపొందించు కోవాలి



- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా

**గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**పటాన్ చెరు, జనవరి 26, (సిరి న్యూస్) :** ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపు నిచ్చారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకొని చిట్కుల్ లోని ఎన్ ఏం ఆర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీ, అంగన్వాడి స్కూల్, హనుమాన్ టెంపుల్, దుర్గమ్మ టెంపుల్, ముదిరాజ్ భవన్, గొల్ల కురుమ సంఘం, జగ్జీవన్ యూత్, గవర్నమెంట్ హాస్పిటల్, చాకలి ఐలమ్మ విగ్రహం, లక్ష్మీ నగర్ కాలనీ, నవ క్రాంతి యూత్, గాంధీ విగ్రహం దగ్గర, మహిళా సంఘం, వెటర్నరీ హాస్పిటల్, హై స్కూల్ లలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేస్తూ తెలంగాణలో ప్రజా పాలన కొన సాగి స్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీ కి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.15 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థులు, మహిళా, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# వార్డులో నీటి సమస్య లేకుండా చేసిన యువ నాయకుడు

- సొంత డబ్బులతో 5 బోర్లు 7 లక్షల 50 వేల రూపాయలతో నీటి సమస్యకు స్వస్తి
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు
- చిరును సన్మానించిన వార్డు ప్రజలు




**సదాశివపేట. జనవరి 26. (సిరి న్యూస్)** సదాశివపేటలోని వార్డు నెంబర్ 2.లో శివపురి కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత డబ్బులతో 5 బోర్లు 7 లక్షల 50 వేల రూపాయలతో వేయించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు. సోమవారం 5 బోర్లను కాలనీవాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ వార్డు నెంబర్ 2 లో నీటి సమస్య నేటితో తొలగిపోయింది అన్నారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ యువ నాయకుడు చిరు ద్వారా మా కాలానికి పెద్ద సమస్య అయినటువంటి నీటి సమస్య తొలగిపోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాల కళ నేటితో మాకు తీరిపోయింది అన్నారు. కాలనీవాసులందరూ చిరు కు సన్మానం చేయడం జరిగింది. నర్సింలు, రాజు, యాదగిరి, తయ్యార్, ఇమాజ్, అంజన్న, నర్సింగ్, రాములు, అశోక్, సాయిలు, కుమార్, జీవన్, రాజు, రాహుల్, ఇస్మాయిల్, శ్రీను, రమేష్, అనిల్ గౌడ్, ఇనయత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించడం గర్వంగా ఉంది



- గుమ్మడిదల మహిళ చెన్నం శెట్టి మౌనిక ఉదయ్ కుమార్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గుమ్మడిదల మహిళా పారిశ్రామికవేత్త

**గుమ్మడిదల, జనవరి 26 (సిరి న్యూస్) :** దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నేరుగా వీక్షించడం గర్వంగా ఉందని గుమ్మడిదల మహిళా పారిశ్రామికవేత్త చెన్నం శెట్టి మౌనిక ఉదయ్ కుమార్ తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కాయిర్ బోర్డు, మహిళా కాయిర్ యోజన కింద ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్తలను వారి జీవిత భాగస్వాములతో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ వేడుకను వీక్షించడానికి తమకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని అందులో భాగంగా సోమవారం ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించిన అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ఐక్యత సమగ్రతను ప్రతిబింబించే వేడుకలను చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సైనికుల పెరేడ్ తోపాటు విన్యాసాలు, సాంస్కృతి కార్యక్రమాలు తిలకించినట్లు తెలిపారు.మహిళా సాధికారత, సామాజిక సేవల రంగాల్లో మైత్రి ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు ఈ జాతీయ స్థాయి అనుభవం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీలో పొందిన అనుభవాలను గుమ్మడిదల ప్రాంత సామాజిక అభివృద్ధికి వినియోగించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో చండీ పారాయణం సరస్వతి హోమం



**జహీరాబాద్ జనవరి ( సిరి న్యూస్)** జహీరాబాద్ జనవరి 26 పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల స్రవంతి కాలేజ్ లో సోమవారం నాడు కృష్ణమాచారివిజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నవగ్రహ హోమం, చండి పారాయణం సరస్వతి హోమం సుదర్శన హోమం రుద్ర హోమం కార్యక్రమాలు రెండవ రోజు పూజలు కొనసాగన ఉన్నాయి. భక్తులు ఉత్సాహంగా పాల్గొని పూజా విధానాలను భక్తిశ్రద్ధలతో నిర్వర్తించారు.ఈ పవిత్ర కార్యక్రమాలు మూడు రోజులపాటు కొనసాగుతున్నాయనీ నిర్వాహకులు తెలిపారు. దేవతలకు అర్చన చేయడం వలన భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, సంకల్ప శక్తి లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు భక్తులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారిగా బొంతపల్లి ఆలయం ఈవో




**గుమ్మడిదల, జనవరి 26 ( సిరి న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. జిల్లాలోని శైవ క్షేత్రాలలో ఒకటైన భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున ఉత్తమ కార్యనిర్వాహణ అధికారిగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# సెలవు రోజులతో ఆలయానికి భక్తుల తాకిడి



**గుమ్మడిదల జనవరి 26 (సిరి న్యూస్) :** వరుసగా రెండు రోజులు సెలవు దినాలు కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సహిత వీరభద్రస్వామి ఆలయం ఆది సోమవారాలు రెండు రోజులు కావడంతో భక్తులు తాకిడితో ఆలయం కిటకిటలాడింది. ఉదయం నుండి భక్తులు బారులు తీశారు దర్శనాలకు క్యూ లైన్ లో వేచి నిలబడిన పరిస్థితి వచ్చింది. ఆదివారం తోపాటు సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలవు దినం కావడంతో వీరభద్ర స్వామి దర్శనం అనంతరం భద్రకాళీ మాత అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులు కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.

# జిన్నారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు




**జిన్నారం జనవరి 26 (సిరి న్యూస్)** నూతనంగా ఏర్పడిన జిన్నారం మున్సిపాలిటీకి తెలంగాణ ప్రభుత్వం 15 కోట్ల రూపాయల నిధులు జీవో విడుదల చేస్తూ జారీ విడుదలతో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వీట్ లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు జిన్నారం మున్సిపాలిటీని నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే క్రిష్ణ, ఎంపిపి రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, మోహన్, సురేష్, రగు, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందోల్ జోగిపేట మున్సిపాలిటీ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- చిట్టిబాబు పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ
- 15వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బరిలో చిట్టిబాబు



**అందోల్ జనవరి 26 (సిరి న్యూస్) :** ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలోగల 15 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆకుల చిట్టిబాబు ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా తన యొక్క పుట్టినరోజు సందర్భంగా 15వ వార్డులో కార్యకర్తలు ఏర్పాటుచేసిన బర్త్డే కార్యక్ర మాలకు హాజరవుతూ ఆయన ప్రజలకు పుట్టి నరోజును పురస్కరించుకొని వార్డులో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసం ఎవరో వస్తుంటారు పోతుంటారు ఆయన అన్నారు. అభివృద్ధి అంటే గతంలో కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఉన్న వ్యక్తిగా గత ఇంతకుముందు ఉన్న వార్డులో నేను చేసిన పనులకు నా మీద ఉన్న అభిమానంతో నేను అందరిలాగా ఓట్ల కోసమే రావడం లేదు. వార్డు ప్రజల సమస్యలు ఎల్లప్పుడూ పరిష్కరించడం కోసం వార్డు అభివృద్ధి ,వార్డులో సిసి రోడ్లు కావచ్చు డ్రైనేజీ మోరీలు కావచ్చు కొరత లేకుండా నీటి సమోసా లేకుండా బోర్లు వేయిస్తానని అన్నారు. నా వంతుగా గెలిచిన ఆరు నెలల నుంచి పనులు చేపట్టి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మీరందరూ సహకరించి మీ కుటుంబ సభ్యునిగా పెద్దలు చిన్నలు మహిళలు యువతి యువకులు అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండి నన్ను భారీ మెజారిటీతో గెలిపించి వార్డు అభివృద్ధికి తోడు పడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, చోటు ఖాన్, అడ్డు, సోయల్,



ఇమ్రాన్ ఖాన్, రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టికెట్లు కరారు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

- 4వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాధవి బలరాం యాదవ్
- 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తాలూకా విజయలక్ష్మి లక్ష్మణ్
- 6వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రొయ్యల నాగరాణి సత్యం
- 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షకీల్
- 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి నాగరత్నం గౌడ్.





**అందోల్ జనవరి 26 (సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ 4,5,6,7,8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థుల బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేశారు. మాకు ఆశీర్వదించి మాపై నమ్మకం ఉంచిన మాజీ చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులతో భారీ మెజార్టీతో మా వార్డ్ లను గెలిపించుకొని మీకు గిఫ్ట్ గా ఇస్తామని ఐదు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు సంతోషం వ్యక్తపరిచారు.





# రామచంద్రారెడ్డినగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా మల్లారెడ్డి



**రామచంద్రపురం(సిరి న్యూస్ 26) :** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామ చంద్రారెడ్డి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా వెన్నవరం మల్లారెడ్డి సోమవారం ఎన్నిక య్యారు. కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వ హించిన సర్వసభ్య సమావేశంలో కాలనీ వాసులు ఏకగ్రీవంగా కొత్త అధ్యక్షుడిని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మా ట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తా నన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహ కారంతో ఆర్సీరెడ్డి నగర్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ ముఖ్యంగా కాలనీ భద్రతపై ప్రత్యేక చొరత తీసుకుంటామని చెప్పారు. మిగతా కార్య వర్గాన్ని రెండు మూడు రోజుల్లో ఎన్నుకుంటా మని తెలిపారు. ఈ మేరకు స్థానిక కార్పొ రేటర్ పుష్ప నగేశ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, ఇతర కాలనీ పెద్దలు మల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. డోకూరి రామ్మో హన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి. వీరారెడ్డి, కుమార్ గౌడ్, నాగభూషణం. సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, సుభాష్ రెడ్డి, విశ్వనాథం, విఠల్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం



**నార్సింగి, జనవరి 26 (సిరి న్యూస్) :** మండల వ్యాప్తంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీలార్ కార్యాలయంలో తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బీమరి సృజన, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎం.ఏ.ఓ భరత్ కుమార్ అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల తో పాటు గ్రామ పంచాయతీలలో, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఏ.ఓ భరత కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువ లకు కట్టుబడి, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సహోదర భావం తో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, దేశానికి ప్రపంచం లోనే అగ్ర స్థాయికి తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు.

# తూప్రాన్ గీతా స్కూల్ లో గణతంత్ర దినోత్సవం





**తూప్రాన్ జనవరి 26 సిరి న్యూస్ :** తూప్రాన్ గీతా స్కూల్ లో సోమవారం రోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ పిన్నక ఉషా జండా ఫ్లాగ్ ఎగుర వేసి విద్యార్థిని విద్యార్థులచే గణపతి శ్లోకాలతో దేశభక్తిత సాంస్కృతిక భరత నాట్యం ఎన్ సి సి చిన్నారుల వేషధారణతో స్కూల్ ప్రాంగణంలో వచ్చిన చిన్నారుల పేరెంట్స్ ఆనందోత్సవాల మధ్య గణతంత్ర వేడుకలను నిర్వహించి అలరించాయి ఆక ట్టుకున్నాయి గణతంత్ర దినోత్సవ ప్రాము ఖ్యతను పాఠశాల కరస్పాండెంట్ పిన్నక రామాంజనేయులు మాట్లాడుతూ

రాజ్యాంగం అవతరించిన ఈ సందర్భం చారిత్రకం ప్రతి పౌరుడు దేశం పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్నారు విద్యార్థులు చదువుకుని దేశ నిర్మాణానికి తోడుపడుతూ భారతదేశ గౌరవాన్ని కాపాడుతూ దేశభక్తి పట్ల అంకితం కావాలని సూచించారుఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పి ఉష డైరెక్టర్లు బి రాఘవేందర్ గౌడ్ నారాయణ గుప్త భరత్ మౌనిక ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యా యులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి



**రామాయంపేట, జనవరి 26 (సిరి న్యూస్):** రామయంపేట పట్టణములోని తహసీల్దార్ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ రజని కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు . వాహనదారులు యూటర్న్ చేసే క్రమంలో 100 మీటర్ల దూరంలో ఇండికేటర్ వేసుకొని నెమ్మదిగా వెళ్లాలని యువతకు సూచించారు. వాహనం నడిపేవారు సీట్ బెల్ట్, హెల్మెట్, ధరించి డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ గౌస్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# నగరం ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం



**రామాయంపేట, జనవరి 26 (సిరి న్యూస్) :** నిజాంపేట మండల పరిధిలోని నగరం ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటుచే సిన కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు, ఆట పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ సుశీల సురేష్ పాఠశాలకు సౌండ్ బాక్స్ మరియు ఆర్వో వాటర్ ఫిల్టర్ అంద జేశారు. ఉప సర్పంచ్ గుగ్లోత్ నాజాం పాఠ శాలకు ఆరు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తర గతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి 1011 రూపాయలు నగదు, రెండవ బహుమతి 511 /-రూపాయలు అందిస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపా ధ్యాయులు వెంకటేష్, కల్పన,స్రవంతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆరిఫ్ హుస్సేన్, AAPS చైర్మన్ భాగ్యలక్ష్మి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో కాంగ్రెస్ ఇన్‌చార్జి

# మహిపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**రామాయంపేట, జనవరి 26 (సిరి వార్త) :** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో ఆదివారం సాయంత్రం రథసప్తమి మంచి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం ప్రారంభించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలు 12 వార్డులు ఉన్నాయి.. ఒకటో వార్డు, 5 వార్డు, ఏడవ వార్డు లలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు, స్థానిక మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి,పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, వై రమేష్ రెడ్డి, ఎనిషెట్టి సంతోష్ తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పెద్ద శంకరంపేట జనవరి 26( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇంచార్జ్ ఎమ్మార్వో కిషోర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతికుమార్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల వద్ద మండల పార్టీ అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు..

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెల్దుర్తి, జనవరి 26 (సిరి న్యూస్) :** గణతంత్ర దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మండలం లోని అన్ని పంచాయతీ కార్యాలయం, లలో, మండల కేంద్రం లోని వ్యవసాయ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగరవేశారు. అదేవి ధంగా అన్ని ప్రభుత్వ పాఠశా లలో జెండా ఎగురవేయడంతో పాటు చిన్నారులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజే శారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీ ల అధ్యక్షులు, ఆయా శాఖల మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# కలెక్టర్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్న తూప్రాన్ సీఐ రంగాకృష్ణ




తూప్రాన్ జనవరి 26 సిరి న్యూస్ :తూప్రాన్ సర్కిల్ పరిధిలోని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ కు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్ పి డివి శ్రీనివాస్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదగా సేవ ప్రశంస పత్రం అందుకున్న తూప్రాన్ సిఐ రంగాకృష్ణను అభినందిస్తూ తూప్రాన్ సర్కిల్ లోని తూప్రాన్ మనోహరాబాద్ శివంపేట్ వెల్దుర్తి మండలాలలో నేరాలను అదుపు చేయడంలో జరిగిన నేరాలను వెంటనే విచారణ చేపట్టి అరికట్టడంలో ఆన్ లైన్ మోసాలను గ్రామాలలో దొంగతనాలను మాదక ద్రవ్యాల విషయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఫ్యామిలీ కౌన్సిలింగ్ విషయాలలో చైన్ స్నాచింగ్ కేసులను వెంట వెంటనే పరిష్కరిస్తూ నిందితులను అరెస్టు చేసి కోర్టుకు అప్పగించడంలో చాలా చాకచక్యంగా వెవరించిన పనితీరును గమనించిన ఉన్నత అధికారులు ఈరోజు మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ప్రశంస పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో సిఐ రంగాకృష్ణతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టేక్మాల్ జనవరి 26 (సిరి న్యూస్) : మండల వ్యాప్తంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తులసిరామ్, టేక్మాల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై అరవింద్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రియాజ్ దిన్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాంప్రసాద్, టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధాకర్, వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఏపియం గోపాల్, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ హరిత, బస్టాండ్ ఆవరణలో నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు భాస్కర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు . మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ పాఠశాలలో ఆయా గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ. మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవం ప్రతి పౌర్ణమిలో దేశభక్తిని పెంపొందించే పర్వదినమని తెలిపారు. భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ఐక్యమత్యంతో దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని అలాగే భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాసిల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు ఉపాధ్యాయులు ప్రజలు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# గణతంత్ర దినోత్సవం వేడుకలు



నర్సాపూర్ జనవరి 26 (సిరి న్యూస్) : 77 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నర్సాపూర్ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాసంస్థలలో వ్యాపార సంస్థలలో పార్టీ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణలు జరిగాయి.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వేచ్ఛ అందరికీ న్యాయం, హక్కులకు రక్షణ, సమానత్వం గుర్తింపు నిచ్చిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాం ఇది ఎంతో గర్వకారణమన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా, కోట్లాది ప్రజల ఆశలు సాకారమైన దినము గా పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని కలిగిన దేశంగా భారతదేశం నిలిచిందని, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు..



# తూప్రాన్ సమీకృత కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు



తూప్రాన్ జనవరి 26 సిరి న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ మండల కేంద్రంలో సమీకృత కార్యాలయం వద్ద సోమవారం రోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించిన సబ్ డివిజన్ అధికారి ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఎస్ఐ గంగరాజు మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యాలయ సిబ్బంది నాయకులు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డు అందుకున్న అసూరి సరళ



పెద్ద శంకరంపేట జనవరి 26 సిరి న్యూస్:పెద్ద శంకరంపేట: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డుకు అల్లాదుర్గం ప్రాజెక్టులోని పెద్ద శంకరంపేట తొమ్మిదవ అంగన్వాడీ సెంటర్ ఉపాధ్యాయురాలు అసూరి సరళ ఎంపికయ్యారు. ఆమెకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ బాలల పోషణ, విద్యా అభివృద్ధిలో అంగన్వాడీ ఉపాధ్యాయినుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయినులను ప్రభుత్వం గుర్తించి అవార్డుల ద్వారా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అడిషనల్ కలెక్టర్ నాగేష్, డిడబ్ల్యూడీఓ హేమ భార్గవి, సిడిపిఓ పద్మతో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నిజాంపేట, జనవరి 26 (సిరి న్యూస్) : నిజాంపేట మండల కేంద్రంలో మరియు అన్ని గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజేష్,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ రాజిరెడ్డి,మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మరియు ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అన్ని రాజ్యాలకంటే గొప్పదని రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులు అన్ని ఫలాలు అందరికీ చేరాలని స్వేచ్ఛ సమానత్వం వెల్లి విరవాలని మానవుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లరాదని ఆయన అన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్మెటి నరేందర్,పంచాయతీ కార్యదర్శి నర్సింలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో 77వ గణతంత్ర వేడుకలు



**కౌడిపల్లి :** మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు , బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ,ఎస్ బీ ఐ బ్యాంక్ వద్ద సౌజన్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో హెచ్ఎం లలిత దేవి, ,స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అమర్, సమీకృత బాలికల వసతి గృహం వద్ద ఇంచార్జ్ వార్డెన్ స్వాతి ,ఎంపీడీవో కార్యాలయం వద్ద ,ఎంపిడివో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగీత, పశు వైద్య కార్యాలయం వద్ద , డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజ్ ,ఆశ్రమ వసతి గృహం వద్ద, ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ప్రణయ్ కుమార్ . మండల పరిధి అన్ని గ్రామాలలో పాఠశాలల వద్ద ప్రధానో పాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవి ష్కరించారు. అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకు న్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్ , ఆర్ఐ విజయ లక్ష్మి, ఏవో స్వప్న జాదవ్ ఎంపీఓ రామారావు, పి ఆర్ ఏ ఈ మారుతి, కౌడిపల్లి ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, పంచాయతీ వార్డ్ సభ్యులు, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ నాయకులు అమర్ సింగ్ రాథోడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, యువ నాయకులు , పోలా నవీన్ కుమార్, కౌడ శ్రీనివాస్ గుప్తా, సందీప్ కుమార్, సారా ప్రతాప్ గౌడ్, నాయకులు పుండరీకం గౌడ్, డా,పురుషోత్తం , సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్, మక్బుల్, మురళీ ,వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు,నాండ్ల వెంకటేష్ గుప్త,కుర్మా లక్ష్మణ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్ , మాజీ సర్పంచ్ రాజేందర్,దర్జీ రమేష్, కౌడిపల్లి సెక్రెటరీ వెంకటేశం , కరోబార్ ఎల్లం, హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

- **ఘనంగా అగ్నిగుండాలు, బోనాలు**
- **భక్తిశ్రద్ధలతో మల్లన్న కల్యాణం**
- **కౌడిపల్లిలో కొనసాగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు**
- **భారీగా హాజరైన భక్తజనం**
- **ఆకట్టుకున్న పోతరాజుల నృత్యాలు**
- **జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్**





**కౌడిపల్లి జనవరి 26 ( సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఈనెల 23న ప్రారంభమైన జాతర ఉత్సవాలు కొనసాగు తున్నాయి జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం దేవుని లగ్నం అగ్ని గుండాలు తొక్కుట ఉక్కు గొలుసు తెంపుట బోనాలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారులు అగ్ని గుండాలు తొక్కుట తదితర కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి జాతర ఉత్సవా లలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు కృష్ణ గౌడ్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి కృపా కటాక్షం వలన ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని రైతులకు పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు కార్యక్రమంలో కౌడిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ,గ్రామ ప్రముఖులు యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



**మనోహరాబాద్, జనవరి 26. సిరి న్యూస్ :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవసరం నిమిత్తం మైక్ సెట్ ను గ్రామానికి చెందిన వార్డ్ సభ్యుడు సాదు సత్యనారాయణ ముదిరాజ్ పాఠశాలకు బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా ఎప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కందల రాజనర్సింహ,మాజీ సర్పంచి ప్రభావతి పెంటయ్య,ఉప సర్పంచి రామ్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు నాగిరెడ్డి పాలకవర్గ సబ్యులు విద్యార్థులు గ్రామస్థులు నర్సింలు సాదు సాయి బాబా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**మనోహరాబాద్, జనవరి 26. సిరి న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల వ్యాప్తంగా అధికారులు, యువకులు, కుల సంఘాల సభ్యులు ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆంజనేయులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రవీందర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సుభాష్ గౌడ్, వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఏవో స్రవంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జోష్నా దేవి, మనోహరాబాద్ 44వ జాతీయ రహదారి వెంట ఉన్న జిఎంఆర్ టోల్గేట్ వద్ద కార్మిక సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, యువజన సంఘాల వద్ద యువకులు, కుల సంఘాల వద్ద కుల సంఘం నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. జెండా పండుగ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పలు వృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా కైరోన్నిసా



**మనోహరాబాద్, జనవరి 26. సిరి న్యూస్ :** మండలంలోని కాళ్ళకల్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా సర్దార్ కైరోన్నిసా ను నియమించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు వీడ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల లో స్థానిక సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్ అధ్యక్షతనలో నిర్వహించ సమావేశంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవితవ్యం, వారికి అందించే మౌలిక వసతులపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్ గా గ్రామానికి చెందిన సర్దార్ కైరోన్నిసా ను ఏకగ్రీవంగా చైర్మన్ గా నియమించారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య వారధిగా చైర్మన్ వ్యవహరిస్తారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులకు బోధనతో పాటు ఆరోగ్యవంతమైన మధ్యాహ్నం భోజనం పథకం, మెరుగైన వైద్య సేవలు అందించడానికి చైర్మన్ పాత్ర ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధతో పాటు నిరంతరం విద్యార్థులు పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన చైర్మన్ కైరోన్నిసా మాట్లాడుతూ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిరంతరం వారి పర్యవేక్షణలో ఉంటామన్నారు. విద్యతో పాటు మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్యవంతమైన ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా మైక్ సెట్ అందజేత

**చిలిపిచేడ్ జనవరి 26 సిరి న్యూస్ :** చిలిపిచేడ్ మండలం సోమక్క పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చండూరు గ్రామానికి చెందిన దాత చౌటకూర్ గోవర్ధన్ రెడ్డి రూపాయలు 23 విలువైన మైక్ సెట్ ను సోమవారం అందజేశారు. ఎంఈఓ విట్టల్, సర్పంచ్ దుర్గాచలం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాతను పాఠశాల బృందం అభినందించింది. విద్యాబీవృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, విశ్వంబర స్వామి, లక్ష్మణ్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



▪ **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

**ఆందోల్ జనవరి 26 (సిరి న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలోగల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ 1950 జనవరి 26 మన భారత రాజ్యాంగం అమ్మలు లోకి వచ్చింది. భారతదేశ ఒక స్వతంత్ర దేశంగా మారడమే కాకుండా భారతదేశ ప్రజలకు చట్టాలను మరియు నిబంధనలు రూపొందించుకున్న రోజు అని ఆయన తెలియజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోరూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఇది మనకు మానవత్వం స్వేచ్ఛ మరియు సోదర భావాన్ని ప్రసాదించింది ఈ దేశ పౌరులుగా మనం మన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం. మాజీ ఎంపీపీ బాలయ్య ,మాజీ సర్పంచ్ శంకరయ్య, పార్టీ సీనియర్ నాయకులు, చాపల వెంకటేశం. సీనియర్ నాయకుడు పట్లూరి శివశేఖర్ ,మాజీ కౌన్సిలర్ ప్రవీణ సంతోష్, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, మాజీ కౌన్సిలర్ షకీల్, రామా గౌడ్, రొయ్యల సత్యం, తాల్క లక్ష్మణ్, శ్రీధర్, పల్లె వెంకటరమణ, విజయ్ కుమార్, రవీందర్ గౌడ్, సంతోష్, తుడుం పోచయ్య , తుడుం రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో మెలుకువలు నేర్పే సంస్థ ఆస్క్

- **ఘనంగా ఆస్క్ వార్షికోత్సవ వేడుకలు**
- **కార్యక్రమానికి హాజరైన ప్రొఫెసర్ కంచె ఐలయ్య షెపర్డ్**




**రామచంద్రాపురం (సిరి న్యూస్ 26) :** వృత్తి విద్యలో మెలుకువలు నేర్పే లాభాపేక్ష లేని సంస్థ ఆస్క్ ఒక్కటేనని కంచె ఐలయ్య అన్నారు. తెల్లాపూర్‌లోని ఆస్క్ క్యాంపస్‌లో స్థాపించిన పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫి అండ్ ఇంగ్లీష్ ట్రైనింగ్ నాలుగో ఫౌండేషన్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంచె ఐలయ్య హాజరై లర్నింగ్ ఇంగ్లీష్ నేషనలిజం అనే పుస్తకాన్ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కంచె ఐలయ్య మాట్లాడుతూ చక్కని వాతావరణంలో ఉచితంగా ఫెల్లర్, భోజన సదుపాయాలు కల్పించి వృత్తి విద్యలో మెలుకువలు నేర్పే లాభాపేక్ష లేని సంస్థ ఆస్క్ ఒక్కటేనని అన్నారు. ప్రతనిత్యం పేద విద్యార్థులు బాగోగులు చూసుకుంటూ ఉచితంగా విద్య, కల్పిస్తున్నారన్నారు. వారి సేవలు ఎప్పటికీ మరవలేనివని, కుటుంబ సభ్యులు కూడా సత్తయ్య బాటలోనే నడుస్తుండటం అభినందనీయమన్నారు. దేశం నలు మూలల నుండి, 22 రాష్ట్రాల నుండి వందలాది మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి లాంగ్వేజ్‌తో పాటు డేటా సైన్స్ పరిజ్ఞానం కూడా పొందుతున్నారని వివరించారు. నాలుగేళ్లలో 1100 మంది విద్యార్థులు పూలే, అంబేద్కర్ పుస్తకాలను సావిత్రి బాయి రచనలను తెలుసుకున్నారని, వారి ఆశయాలను పొంది పుచ్చుకుని సామాజిక చైతన్యవంతులయ్యారని అన్నారు. సొంత ఖర్చుతో ఇలాంటి విద్యా సేవ చేస్తున్న సత్తయ్య కుటుంబం చరిత్రలో మిగిలి పోయే పని చేశారని కంచె ఐలయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆస్క్ ఫౌండర్ కొల్లూరి సత్తయ్య, కో ఫౌండర్ అమృతమ్మ, డైరెక్టర్ సుదర్శన్ బాలబోయిన, జనరల్ సెక్రటరీ కొల్లూరి భరత్, ఫాకల్టీ మణికంఠ, ప్రశాంత్ తివారి పాల్గొన్నారు.

# చెరువులో దూకి మహిళ మృతి



**హత్నూర,జనవరి 26,(సిరి న్యూస్) :** కుటుంబ కలహాలతో మహిళా చెరువులో దూకి మృతి చెందింది.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామం తాలూకా సాయిలు తండ్రి దుర్గయ్య , ఎస్సీ మాల, వృత్తి కూలీ, తన భార్య రుక్కమ్మ 40 శనివారం ఉదయం ఇంటి నుండి వెళ్లిన సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. చుట్టుపక్కల బంధువుల వెతికిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం 6:30కు గ్రామస్తుడు తెలుపగా ఒక ఆడ మనిషి మృతదేహం గ్రామ చెరువు తూమ్ వద్ద నీటిలో తేలి ఉన్నదని తెలుపగా భర్త వెళ్లి చూడగా ఆ మృతదేహం తన భార్యదిగా గుర్తించాడు. భార్య రుక్మమ్మ గతంలో కూడా రెండు మూడు రోజులు ఇంటి నుండి వెళ్ళి తిరిగి వచ్చేదనీ అలా వస్తుందని అనుకున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా గొడవపడి మనసులో పెట్టుకొని చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నదని ఇట్టి విషయంలో ఎలాంటి అనుమానం లేదనీ ఇట్టి విషయమై విచారణ జరిపి తగు న్యాయం చేయగలరని భర్త హత్నూర పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# గ్రంథాలయంలో ఎగరని జాతీయ జెండా



**ఝరాసంగం జనవరి 26 సిరి న్యూస్ :** ఝరాసంగం మండల కేంద్రంలోని గ్రంథాలయం గణతంత్ర దినోత్సవ వేడుకలకు దూరంగా ఉంది. గ్రంథాలయం విజ్ఞానాన్ని, సమాచారాన్ని, సంస్కృతిని భద్రపరిచే జ్ఞాన కేంద్రాలు. ఇవి ప్రజల పుస్తక పఠనాసక్తినీ పెంపొందించడంలో, సామాజిక చైతన్యానికి కీలక పాత్ర పోషిస్తాయి. దేశ సంస్కృతిని, చరిత్రను భావితరాలకు అందించే నిధి వంటివి. అలాంటి విజ్ఞాన బండాగారంలో దేశవ్యాప్తంగా జరుపుకునే గణతంత్ర వేడుకలను నిర్వహించే వారే కరువయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశం సర్వోమ గణతంత్ర రాజ్యాంగా అవతరించింది. దేశ ప్రగతిని వారసత్వాన్ని గణతంత్ర దినోత్సవ రోజు జాతీయ జెండా ఎగరవేయకపోవడం గ్రంథాలయ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం రిపబ్లిక్ డే రోజు గ్రంథాలయానికి తాళం వేసి ఉండడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. గణతంత్ర వేడుకలను నిర్వహించుకోపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గ్రంథాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ ఈవోగా శశిధర్ గుప్తాకు
# జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు



**అమీన్ పూర్, జనవరి 26, (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేవాదాయ శాఖ తరపున ఉత్తమ కార్యనిర్వాహణ అధికారిగా బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ఈవో శ్రీ యు. శశిధర్ గుప్తా అవార్డు అందుకున్నారు. దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పరిపాలనలో నిబద్ధతతో కూడిన సేవలందించినందుకు ఈ అవార్డు లభించింది. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ముందుండి నడిపిస్తూ, భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అధికారులు ప్రశంసించారు. ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు శశిధర్ గుప్తాకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ సేవలు అందిస్తూ దేవాలయ ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు

# జాతీయ సింహాల దిమ్మె ఏర్పాటు



**గుమ్మడిదల, జనవరి 26( సిరి న్యూస్) :**కానుకుంట గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ సింహాల దిమ్మెను ఏర్పాటు చేసినట్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పోతురాజు పోచయ్య తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సింహాల( సత్యమేవ జయతే) గుర్తు గల దిమ్మెను ఏర్పాటు చేశారు. కానుకుంట గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఈ గుర్తు గల దిమ్మెలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ సింహాల మధ్య జెండాను ఎగురవేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాటరీ సైకిల్ ఆవిష్కరణ

▪ ఇందూరి రమేష్





**సదాశివపేట. జనవరి 26 (సిరి న్యూస్)** :పర్యావరణహిత రవాణా దిశగా మరో కీలక అడుగు పడింది. మిస్టర్ సాయి కిరణ్ స్వయంగా రూపకల్పన చేసిన బ్యాటరీ సైకిల్ ను విజయవంతంగా ఆవిష్కరించారు. ఈ వినూత్న ఆవిష్కరణకు మిస్టర్ ఇందూరి రమేష్ అందించిన స్పాన్సర్ షిప్ సహకారం ఎంతో తోడ్పడింది. ఈ బ్యాటరీ సైకిల్ తక్కువ ఖర్చుతో, ఇంధనాన్ని వినియోగించకుండా, రోజువారీ ప్రయాణాలకు అనువుగా రూపొందించబడింది. ఇది వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో తోడ్పడటంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఈ ఆవిష్కరణ ద్వారా సాయి కిరణ్ సాంకేతిక నైపుణ్యం, పచ్చ సాంకేతికతపై ఉన్న ఆసక్తి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడిన మిస్టర్ ఇందూరి రమేష్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి ఆవిష్కరణలు భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ బ్యాటరీ సైకిల్ ఆవిష్కరణకు స్థానికంగా మంచి స్పందన లభిస్తోంది. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగకరంగా మారే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గుమ్మడిదల పారిశ్రామికవాడలో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా




**గుమ్మడిదల, జనవరి 26 (సిరి న్యూస్)** :భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యం పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని పారిశ్రామిక వాడలో మువెన్నెల జెండా రెపరెపలాడింది. జనవరి 26 రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా గుమ్మడిదల మండలంలోని గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో ప్రధాన కార్యాలయాలలో, గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాను ఎగరవేశాలు. మండలంలోని అనంతారం, కానుకుంట, వీరారెడ్డిపల్లి, నాగిరెడ్డిగూడెం, కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, రామ్ రెడ్డి బావి గ్రామంలో నూతనంగా ఎంపికైన గ్రామ సర్పంచులు జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద పరమేశం, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కమిషనర్ దశరథ, మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఉమాదేవి, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద పౌలీణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి జాతీయ జెండాలను ఎగురవేశారు గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద వివిధ పార్టీల కార్యాలయాల వద్ద, కుల సంఘాల వద్ద, యువజన సంఘాల కార్యాలయం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. గ్రామంలో మువ్వన్నెల జెండా సందర్భంగా పండుగ వాతావరణం ఏర్పడింది.

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**జిన్నారం జనవరి 26( సిరి న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిన్నారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీఎన్నికల ఇంచార్జి మాణిక్ యాదవ్ రాష్ట నాయకులు వెంకటేశం గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ ఎవరికీ అవకాశం ఇచ్చిన అందరూ ఐక్యంగా ఉండాలని ఆదేశించారు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం రూపేరావు నరేందర్ సీనియర్ నాయకులు రూపేరావు మహేందర్ కత్తుల రవి కుమార్ నక్క నాగరాజు రూపేరావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పటాన్ చెరు, జనవరి 26, (సిరి న్యూస్):** 77 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని పటాన్ చెరు మండల పరిధి లోని ఇంద్రేశం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ తో పాటు పుర ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటోల ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి బండి శాంతి బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, సాయిలు, శారద, రేవతి, లక్మణ్ రావు సునీత, ఎల్లారెడ్డి, మౌనిక, కల్పన, లాస్య, సుచరిత, శిరీషలు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన అరుదైన తెల్ల ఉడుత



**పటాన్ చెరు, జనవరి 26, (సిరి న్యూస్) :**పటాన్ చెరు డివిజన్ రామచంద్రపురం పట్టణ పరిధి లోని బీడీఎల్ కాలనీ వాసులకు గణతంత్ర దినోత్సవం రోజు ఒక తెల్ల ఉడత కనిపించి సంభ్రమాశ్చర్యాన్ని కలిగిం చింది. ఉడుత మొత్తము తెల్లగా ఉన్నది ఉడత పై ఉండాల్సిన నల్ల చారలు కూడా లేవు. ఇలాంటి తెల్ల ఉడుతలు దేశంలో అరుదుగానే అక్కడక్కడ కనిపిస్తాయని సమాచారము. 2022వ సంవత్సరంలో రామచంద్రపురం రాయ సముద్రంలో ఒడ్డున కూడా ఆ తెల్ల ఉడత కనిపించింది. అదే ఉడత ఇదేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జన్యూ పరమైన మార్పుల వల్ల ఇలాంటి ఉడుతలు పుడతాయి అని జంతు శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. ప్రజలు ఆశ్చర్యం తో చూశారు.

# ఎందరో త్యాగమూర్తుల శ్రమ ఫలం



**సదాశివపేట. జనవరి 26. (సిరి న్యూస్)** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ మహమ్మద్ వాజిద్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ వాజిద్ మాట్లాడుతూ ప్రపంచంలోని దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయంటే భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసి ఐక్యమత్యంగా ఉండటం ద్వారా శత్రు దేశాలు కూడా మనదేశానికి తలవంచాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, కిషోర్ ఇబ్రహీం నయా గ్రూప్ ఎండి, నయా గ్రూప్ డైరెక్టర్లు, నయాబ్ గ్రూప్ టీం మెంబెర్స్ పాల్గొన్నారు.

## ఖదీరాబాద్ స్కూల్‌లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం



**వట్ పల్లి జనవరి 26 (సిరిన్యూస్) :** వట్ పల్లి మండలం పరిధి లోని ఖాదిరాబాద్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగా మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతులను సర్పంచ్ ఇందిరా ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం చేయడంతో చిన్న పిల్లలు ఇప్పటి నుంచే ప్రాథమిక పాఠశాలల కు అలవాటు పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ ఏ కవిత కుమారి, ఉప సర్పంచ్ బిక్కు సాబ్, అంగన్వాడీ టీచర్ సిద్దప్ప ఉపాధ్యాయులు డి సుజాత, అలేఖ్య, సాధన, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జ్యోషి, అంగన్వాడీ టీచర్ లు మంజుల, సత్యమ్మ, స్వరూప పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.